మత్తు పదార్థాలపై పోరాడాలి : ఎస్పీ

మాట్లాడుతున్న ఎస్పీ డాక్టర్ శబరీశ్

ములుగు రూరల్, ఆగస్టు 3: మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోలీస్ అధికారులు పోరాడాలని ఎస్పీ పీ శబరీశ్ అన్నారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రూపొందించిన పోస్టర్‌ను శనివారం తన కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కొందరు డబ్బుపై అత్యాశతో యువతకు గంజాయి వంటి డ్రగ్స్ అలవాటు చేస్తున్నారని, తల్లి దండ్రులు గమనించాలన్నారు. మత్తు పదార్థాలను నియంత్రించడం పోలీస్ అధికారుల బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఓఎస్డీ మహేశ్ గీతే బాబా సాహెబ్, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డీఎస్పీలు రవీందర్, రాములు పాల్గొన్నారు. అర్థ వార్షిక నేర సమీక్షలో ఎస్పీ మాట్లాడుతూ నేరాలను తగ్గించడంతోపాటు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు.

టీజీపీఎస్సీ ఫలితాల్లో చిట్యాలకు ఆరు గెజిటెడ్ పోస్టులు

చిట్యాల, ఆగస్టు 3: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) విడుదల చేసిన ఫలితాల్లో చిట్యాల మండలానికి చెందిన ఆరుగురికి గెజిటెడ్ ఇంజినీర్ ఉద్యోగాలు వరించాయి. జడల్‌పేటకు చెందిన మేరుగు కరిష్మా, దొర్ల మానసరెడ్డిలకు పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్, మిన్నపురం అనూషకు ఆర్‌అండ్‌బీలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్, జూకల్‌కు చెందిన పుట్టపాక నిరంజన్‌కు పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్, చిట్యాలకు చెందిన బుర్ర రోహిత్‌కు ట్రైబల్ వెల్ఫేర్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్, చింతకుంటరామయ్యపల్లికి చెందిన గూడెపు వర్షితకు పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ పోస్టులు వచ్చాయి.

పారిశుధ్య పనులు పక్కాగా చేయాలి

మహదేవపూర్, ఆగస్టు 3 : పారిశుధ్య పనులు పక్కాగా చేయాలని ఎంపీవో ప్రసాద్ జీపీ కార్యదర్శి, సిబ్బందిని ఆదేశించారు. శనివారం మండలంలోని సూరారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛదనం–పచ్చదనం గ్రామ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. వాన కాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా, రహదారులపై మురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇన్‌చార్జి హెచ్ఎం రవీందర్‌నాయక్, జీపీ కార్యదర్శి అంజలిరెడ్డి పాల్గొన్నారు.

డీఎల్ ఈడీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

ఏటూరునాగారం, ఆగస్టు 3 : భద్రాచలం ఐటీడీఏ నిర్వహిస్తున్న డీఎల్ఈడీ కళాశాలలో ప్రవేశాలకుషెడ్యూల్డ్ ప్రాంతంలోని గిరిజనుల నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు స్థానిక గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పోచం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతానికి చెందిన వారై, ఇంటర్మీడియట్‌లో 45శాతం మార్కులు సాధించి ఉండాలన్నారు. ఇంటర్‌లో మెరిట్ ప్రకారం ఎంపిక ఉంటుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మహిళలకు ప్రత్యేక కేటగిరి కింద సీట్లు కేటాయించనున్నట్లు వివరించారు. ఈ నెల 23వ తేదీలోగా దరఖాస్తులను అందించాలని తెలిపారు. కళాశాలలో మొత్తం సీట్లు 50 ఉన్నాయని, దరఖాస్తులు ఏటూరునాగారం, మన్ననూర్, ఉట్నూరు ఐటీడీఏ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. పూర్తి వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ వీరనాయక్ సెల్ నంబర్ 89784 77345కు సంప్రదించాలన్నారు.

సామాజిక దీక్షలకు తరలిరావాలి

మంగపేట, ఆగస్టు 3: ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే సామాజిక చైతన్య దీక్షలకు మాలలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మాల మహానాడు రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తీర్పు ఆర్టికల్ 341కు విఘాతం కలిగిస్తుందని తెలిపారు. నాయకులు పల్లికొండ యాదగిరి, గంగేర్ల రాజరత్నం, మంచాల నాగేంద్ర, కర్రి శ్యాంబాబు, మంచాల నాగేంద్ర కుమార్, గంగర్ల నాగరాజు, బియ్యం శ్రీను, గంధం కిషోర్,కర్రీ పుల్లయ్య, కర్రి వెంకటేశ్, కర్రి చందు, ఏడుకొండలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు అందించాలి

మహదేవపూర్, ఆగస్టు 3 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలకు వచ్చే విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు అందించాలని టీజీఎస్ఆర్టీసీ భూపాలపల్లి మేనేజర్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని కుదురుపల్లి, ఎడపల్లితో పాటు పలు చోట్ల బస్సులు ఆగడం లేదని, విద్యార్థుల సౌకర్యార్థం స్టాప్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

ఉచిత వైద్య శిబిరం

గణపురం, ఆగస్టు 3 : మండల కేంద్రంలోని చెంచుకాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని అనూష ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాలనీకి చెందిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ఫ్రైడే డ్రైడే నిర్వ హించారు. వైద్యులు అనూష, నర్మద, వేణు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

FOR SALE

★Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.
NTW-314865

HOUSE FOR SALE
★HNK భీమారం మధురనగర్ Road No.3, 160 చ.గలు, W/F, 2 BHK, ఎల్లమ్మ కాలనీ Single Bed Room, 1st Floor 2 BHK. శ్రీ మంజునాథ డెవలపర్స్, సెల్: 9182693193.
NT-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

తల్లిపాలే శ్రేష్ఠం

- ఐసీడీఎస్ అధికారులు
- కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు
- అవగాహన కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు

కృష్ణకాలనీ: శ్యామ్‌నగర్‌లో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ సునీత

కృష్ణకాలనీ/మహదేవపూర్(కాటారం)/ మంగపేట/ కన్నాయిగూడెం/ వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 3: తల్లిపాల వారోత్సవాలు శనివారం కొనసాగాయి. పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యాన్ని తెలుపుతూ అవగాహన ర్యాలీలు నిర్వహించారు. భూపాలపల్లి మండలం శ్యామ్‌నగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో టీచర్ సునీత, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు, భాస్కర్‌గడ్డ, సెగ్గంపల్లి, వేషాలపల్లి అంగన్‌వాడీల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు తీశారు. గొర్లవీడు సెక్టార్ సూపర్‌వైజర్లు సునీత, అరుణ మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠమని అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, ఆతర్వాత తల్లిపాలతోపాటు అనుబంధ పోషకాహారం తినిపించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు పాల్గొన్నారు. భూపాలపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, శోభారాణి, బాలమ్మ, అరుణ, సువర్ణ, సుగుణ పాల్గొన్నారు. మహదేవపూర్, కాటారం మండలాల్లోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల ప్రాముఖ్యం, హ్యాండ్ వాష్ గురించి అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. కాటారం పీహెచ్‌సీ డాక్టర్ మౌనిక, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగరాణి, అంగన్‌వాడీ టీచర్ సత్యవాణి పాల్గొన్నారు. మంగపేట మండలం బోరు నర్సాపూర్ పరిధిలో కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి మాట్లాడారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఏఎన్ఎం జమున, అంగన్‌వాడీ కార్యకర్తలు సరోజిని, రుద్రమాదేవి, అంజలి, వనజ, కార్యదర్శి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. కన్నాయిగూడెం మండలం గూర్రేవులలో 4వ అంగన్‌వాడీ కేంద్రంలో పీహెచ్‌సీ వైద్యుడు అభినవ్ పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యాన్ని వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు మాధవి, సూరమ్మ, రంగమ్మ, కమురున్నిసా, అనిత, రజిత, సుగుణమ్మ, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఏఎన్ఎంలు సబిత, కవిత పాల్గొన్నారు. వెంకటాపురం (నూగూరు) మండలం పెరుకబజార్ అంగన్‌వాడీ సెంటర్‌లో డీడబ్ల్యూఓ స్వర్ణలత లెనినా మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల భవిష్యత్తులో ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. సీడీపీఓ ముత్తమ్మ, సూపర్‌వైజర్ చంద్రకళ పాల్గొన్నారు.

వెంకటాపురం(నూగూరు): మాట్లాడుతున్న డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా

బెదిరిస్తే భయపడేదిలేదు

గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవింద్‌నాయక్

ములుగు రూరల్, ఆగస్టు 3: కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌ను బెదిరిస్తే భయపడేది లేదని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకునేందుకు నాటి పాలకులు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రజల పోరాటమే నెగ్గిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, పోరాటం అనేది బీఆర్ఎస్‌కు కొత్తకాదన్నారు. కార్యకర్తలు అధైర్యపడొద్దని, న్యాయ పోరాటానికి అందరం ముందుంటామని పేర్కొన్నారు.

ప్రధాన రహదారిపై నిలిచిన మురుగునీరు

ప్రధాన రహదారిపై మురుగునీరు

మహదేవపూర్, ఆగస్టు 3 : మండల కేంద్రంలోని శివాజీ చౌక్ ప్రధాన రహదారిపై మురుగునీరు నిలిచి కాలనీవాసులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిలిచి, బురదమయమై వాహనదారులు అదుపు తప్పి కిందపడి గాయాలపాలవుతున్నారు. మురుగు నీరు నిలిచి దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నట్లు కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ టీఎస్ దివాకర

వీసీలో పాల్గొన్న కలెక్టర్ దివాకర, అదనపు కలెక్టర్, ఆర్డీవో, అధికారులు

ములుగు రూరల్, ఆగస్టు 3: స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఇతర అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో తంగేడు మైదానంలో వేడుకలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సందేశాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్ఓ అల్లం అప్పయ్య, డీఈఓ పాణిని, ఎస్పీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీసీఓ సర్దార్‌సింగ్, అధికారులు పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న అధికారులు..

ఆర్వోఆర్ ముసాయిదా బిల్లుపై ఈనెల 23వ తేదీ వరకు అభిప్రాయాల సమర్పణపై హైదరాబాద్ నుంచి సీసీఎల్ఏ కమిషన్ నవీన్ మిట్టల్ నిర్వహించిన వీసీలో కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సీఎం, భూపాలపల్లి జిల్లా ఐడీఓసీ నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై నిర్వహించిన వీసీలో ములుగు నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు.

చట్టం ముందు అందరూ సమానులే

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి

మాట్లాడుతున్న జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జయరాం

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 3: చట్టం ముందు అందరూ సమానమేనని, అసమానతలు లేని జీవితాలను అలవాటు చేసుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.జయరాంరెడ్డి అన్నారు. శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సివిల్ జడ్జి హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా విలువైనదని, వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. రేపటి పని ఈరోజే చేయాలని, ఈరోజు పని ఇప్పుడే చేయాలనే సామెతను మనసులో పెట్టుకొని కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి ఎన్.చిన్నయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిలువేరు అశోక్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెరుగు రవీందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ప్రియాంక, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కే.దామోదర్, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటస్వామి, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అనూష, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ జి.తిరుపతి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

పలిమెల: ఆరోగ్య సూచనలు ఇస్తున్న వైద్యులు

పలిమెల, ఆగస్టు 3: సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, మెడికల్ ఆఫీసర్ మౌనిక సూచించారు. శనివారం మండలంలోని ముకునూరు, గొత్తికోయగూడెంలో అంబట్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కలినడకన వాగులు దాటి వెళ్లి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు చేశారు. మెడికల్ ఆఫీసర్ మౌనిక, ఎంఎల్‌హెచ్‌పీ రఘు రామన్, విజయ్, భాస్యనాయక్, సబ్ యూనిట్ ఆఫీసర్ రమేశ్, ఆరోగ్య విస్తరణ అధికారి సోనోజి పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సామాజిక వైద్యశాల సూపరిండెంటెంట్ సురేశ్‌కుమార్ కోరారు. శనివారం వైద్యశాలలోని స్టాఫ్ నర్సు, ఏఎన్ఎంలు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. వైద్యశాలలకు రోగుల సంఖ్య కూడా పెరుగుతోందని వివరించారు. ఏయే ప్రాంతాల నుంచి ఎక్కువ జ్వరాలు వస్తున్నాయో వాటిని గుర్తించి వారి వివరాలు, గ్రామాల పేర్లు నమోదు చేసి, ఆయా ప్రాంత పీహెచ్‌సీ వైద్యులకు సమాచారం అందిస్తే వైద్యశిబిరాలను నిర్వహించి, జ్వరాలను అరికట్టే అవకాశం ఉంటుందని అన్నారు.

ఆధార్ సెంటర్ లేక ఇబ్బందులు

ఏటూరునాగారం, ఆగస్టు 3: మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా ఉన్న ఆధార్ నమోదు కేంద్రం ఏడాది కింద మూతపడింది. దీంతో మండల ప్రజలు తాడ్వాయి, మంగపేట మండలాలకు వెళ్తున్నారు. గ్రామాల నుంచి మండల కేంద్రానికి రావడమే కష్టంగా ఉండగా, మరో మండలానికి వెళ్లాలంటే మరింత ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

దళితులకు భూమిని ఇప్పించాలి

మంగపేట, ఆగస్టు 3: మండలంలోని కమలాపురం సర్వే నంబర్ 23లో కేటాయించిన 3.19ఎకరాల భూమిని దళితులకు ఇప్పించాలని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు గాజర్ల రాజు కోరారు. ఈమేరకు శనివారం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ భూములను వ్యాపారవేత్త గరికపాటి మోహన్‌రావుకు గ్రామపెద్దల ద్వారా కౌలుకు ఇచ్చారని, భూములు ఇచ్చిన వారికి బిల్లులో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆ సమయంలో చెప్పి మోసం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం ఆ భూమి బిల్లుకు అప్పగించారని పేర్కొన్నారు. కలెక్టర్ స్పందించి ఆ భూములను తిరిగి ఇప్పించాలని కోరారు.

ఎస్‌బీఐ బ్రాంచి ఏర్పాటు చేయాలి

మంగపేట, ఆగస్టు 3: మండలంలోని రాజుపేటలో ఎస్‌బీఐ బ్రాంచి ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకుడు టీఎల్ రవి కోరారు. ఈ మేరకు లీడ్ బ్యాంకు మేనేజర్ జయప్రకాశ్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం మండలంలోని కమలాపురంలోని ఎస్‌బీఐ బ్రాంచి ఉన్నప్పటికీ 20కిలోమీటర్ల దూరంలోని రాజుపేట నుంచి వెళ్లలేకపోతున్నారని పేర్కొన్నారు. రాజుపేట పరిసరాల్లో 15 గ్రామ పంచాయతీలు ఉంటాయని, 20వేలకు పైగా జనాభా ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం బ్రాంచి ఏర్పాటు చేయాలని కోరారు.

మండలస్థాయి వాలీబాల్ పోటీలు

గోవిందరావుపేట, ఆగస్టు 3 : పస్రా పోలీసుల ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలకు తమ జట్టు పేర్లను నమోదు చేసుకోవాలని పస్రా ఎస్సై కమలాకర్ సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 6న జట్టు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల యువత ఫోన్ నంబర్ 8712530189, 8712530410ను సంప్రదించాలని సూచించారు.

స్వచ్ఛదనం-పచ్చదనం'ను విజయవంతం చేయాలి

కృష్ణకాలనీ, ఆగస్టు 3: స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ కే.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ టీ రాజేశ్వర్ అధ్యక్షతన అధికారులు, మెప్మా రిసోర్స్‌పర్సన్స్, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు రోజులపాటు శానిటేషన్, ప్లాంటేషన్ చేయాలన్నారు.

కరెంట్ వైర్లపై పడిన చెట్టు

చెట్టు కూలి.. తెగిన విద్యుత్ తీగలు

ములుగు రూరల్, ఆగస్టు 3: జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి భారీ వృక్షం విరిగి విద్యుత్ తీగలపై పడింది. దీంతో రాత్రి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. కాలనీ వాసులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పరిశీలించగా మూడు విద్యుత్ స్తంభాలు విరిగినట్లు గుర్తించారు. ఏఈ సాయికృష్ణ ఆదేశాల మరకు లైన్‌మెన్ రాజేశ్, రామచందర్, జీపీ సిబ్బంది జయాకర్, బాలు, రాజు, భాస్కర్ శనివారం జేసీబీ సాయంతో చెట్టును తొలగించి కొత్త పోల్స్‌ను వేసి విద్యుత్ పునరుద్ధరించారు.

గణపురం సొసైటీ రైతులకూ రుణమాఫీ చేయాలి

మంత్రి పొంగులేటికి చైర్మన్ వినతి

గణపురం, ఆగస్టు 3: ప్రభుత్వం రూ. 2లక్షల్లోపు రుణమాఫీని మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకూ వర్తింపజేయాలని చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్ కోరారు. ఈ మేరకు శనివారం మండలంలోని గాంధీనగర్‌లో కార్యక్రమానికి హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సొసైటీ ఆధ్వర్యంలో రుణాలు పొందిన రైతులకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ బీఆర్ఎస్ రూ.లక్ష రుణమాఫీ, కాంగ్రెస్ రూ.2లక్షల రుణమాఫీ అమలు చేస్తామంటూ తమ మేనిఫెస్టోలో ఎన్నికల ముందు ప్రకటించడంతో ఆయా రైతు లు సొసైటీలో రుణాలను రెన్యూవల్ చేసుకోలేదని పేర్కొన్నారు. ప్రస్తుత రుణమాఫీ నిబంధన ల ప్రకారం సొసైటీలోని 2,919 మంది రైతులు రూ.8,85,19,752 నష్టపోతున్నారని వివరించారు. రైతు ప్రయోజనాల దృష్ట్యా నిబంధనలను సడలించాలని కోరారు.

ముందస్తు అరెస్ట్

మహదేవపూర్, ఆగస్టు 3 : మండలంలోని ఎడపల్లికి చెందిన దళితబంధు సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు వేమునూరి జక్కయ్యను పోలీసులు శనివారం ముందస్తు అరెస్ట్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంత్రుల పర్యటన నేపథ్యంలో ముందస్తు అరెస్ట్ చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. కాగా, మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో దళితబంధు సాధన సమితి సభ్యుల సమావేశంలో దళితబంధు సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు వేమునూరి జక్కయ్య మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకను నొక్కేందుకు కుట్ర చేస్తోందన్నారు. దళితబంధు సాధన సమితి ఆర్గనైజర్ సెక్రటరీ చకినారపు తారాచందు, సభ్యులు లింగాల రామయ్య, మెరుగు లక్ష్మణ్, గోగుల సమ్మయ్య, మల్లేశ్, తలారీ గట్టయ్య, అమ్మురాజి శ్రీనివాస్, పేట దేవేందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

వాజేడు, ఆగస్టు 3 : మండలకేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ టీ నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆటో యూనియన్ నాయకులు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ. 5,100 నగదు అందజేశారు. అనంతరం నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనియన్ మండలాధ్యక్షుడు ప్రవీన్, ప్రసాద్, రాజు, గంగయ్య, కేశవరావు, చిరంజీవి, నాగేంద్రబాబు, రాకేశ్, నర్సింహరావు, శివ, సమ్మయ్య, సిద్దార్థ, వేణు, ఎల్లారావు, సందీప్ తదితరులు ఉన్నారు.